క్లుప్తంగా

నాగపూర్ తరలిన కాంగ్రెస్ నేతలు



తరలివెళ్తున్న పార్టీ నాయకులు

ఆసిఫాబాద్/బెజ్జూర్: మహారాష్ట్రలోని నాగపూర్‌లో బుధవారం కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాదరావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు, ప్రత్యేక బస్సులో నాగపూర్‌కు తరలివెళ్లారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేశ్, పార్టీ నాయకులు దుర్గం పెంటు, రాజేశ్వర్, గులాబ్ దుర్గే, శ్రీనివాస్, మహేశ్, వినోద్, నారాయణ, గురు, సుభాష్, గులాబ్‌రావు, బాజీరావు, పంచపూల, కళావతి ఉన్నారు. బెజ్జూర్ నుంచి గ్రామాల నుంచి కార్యకర్తలు ప్రత్యేక బస్సులో బయల్దేరి వెళ్లారు. మండల అధ్యక్షుడు బుస శంకర్, నాయకులు హకీం, రాజారాం, శైలేష్, వినోద్, రావి హనుమంత్, వెంకటేశ్, రజన ఉన్నారు.

'అసత్య ఆరోపణలు మానుకోవాలి'



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్: ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్‌గా నియమింపబడ్డ కోనేరు కృష్ణారావుపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడారు. కోనేరు కృష్ణారావుకు జెడ్పీ చైర్మన్ పదవి రాజ్యాంగబద్ధంగా వచ్చిందన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారులను కోరారు. సమావేశంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్, రాము, ఎంఏ వసీం, ఎల్లేశ్, సునీల్, బంక శివ, రవి, వంశీ, సూరజ్, కొండ్ర జగ్గాగౌడ్, కల్యాణ్, సంతోష్ పాల్గొన్నారు.

చెత్త తొలగించరూ..



పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్లూర్ బొక్కివాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల్లో చెత్త పేరుకుపోయింది. దీంతో పొలాలకు నీరందడం లేదు. కాలువలు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా నేటికి చెత్త తొలగించకపోవడంతో పొలాలకు నీరు రావడం లేదని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

గిరిజనులకు నాణ్యమైన వైద్యం

జైనూర్: వైద్యాధికారులు సమయపాలన పాటిస్తూ, గిరిజనులకు నాణ్యమైన వైద్యం అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ అన్నారు. జైనూర్ మండలం జామిని గ్రామంలోని వెల్‌నెస్ సెంటర్‌ను గురువారం జాతీయ నాణ్యత ప్రమాణాల వైద్యాధికారులతో కలిసి సందర్శించారు. వైద్యసేవలు, ఆరు టీకాల వివరాలు, ప్రసవాలపై ఆరా తీశారు. సిబ్బంది, వైద్యులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెకంటేశ్వర్, మండల వైద్యాధికారి జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అధికారులు ప్రొటోకాల్ పాటించాలి'

జైనూర్: గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించేటప్పుడు అధికారులు ప్రొటోకాల్ పాటించాలని జామిని సర్పంచి మెస్రం రాహుల్ అన్నారు. మండలంలోని జామిని పంచాయతీలో హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌లో అందిస్తున్న సేవలను పరిశీలించడానికి గురువారం జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం వచ్చింది. ఆసుపత్రికి వచ్చేవరకు సర్పంచ్, ఉప సర్పంచ్‌కు తెలియకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ముందస్తు సమాచారం అందించకుండా గ్రామాల్లో ఎలా వస్తారని మండల వైద్యాధికారిపై మండిపడ్డారు. దీంతో వారి ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.

ప్రజాపాలన సద్వినియోగం చేసుకోండి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి
- ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ

జైనూర్: ప్రజల అభివృద్ధి, మెరుగైన పాలన కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అధికారులు ప్రజల వద్దకే వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. మండల ప్రత్యేక అధికారి గుణవంత్‌రావు, ఈవో శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రెబ్బెన: నవేగాం, వంకులం, రాంపూర్, ఇందిరానగర్ పంచాయతీల్లో గ్రామసభలకు అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఎంపీపీ సౌందర్య, జెడ్పీటీసీ సంతోష్, మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్, తహసీల్దార్ సమీర్, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: బాబాపూర్‌లో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో 365 పంచాయతీల్లో 1335 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. తహసీల్దార్ పోచయ్య, ఎంపీవో ప్రసాద్, ఎంపీడీవో శశికళ, సర్పంచ్ లక్ష్మి ఉన్నారు.

కెరమెరి: కొఠారి, రింగన్‌ఘాట్, కెస్లాగూడ, కెరమెరి పంచాయతీల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అడిషనల్ డీఆర్‌డీవో, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో మహేందర్ పాల్గొన్నారు. తొలిరోజు 193 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. డిప్యూటీ తహసీల్దార్ రాజలింగు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: గ్రామసభల్లో ప్రజల నుంచి దరఖాస్తు ఫారాలు స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో గంగాసింగ్, సర్పంచులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: డబ్బా, లంబాడిహేటి పంచాయతీల్లో దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ నాగరాజ్‌గౌడ్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ డుబ్బుల నానయ్య, సర్పంచులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌రూరల్: బాబాపూర్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

కాగజ్‌నగర్‌రూరల్: నాగంపేట గ్రామసభలో ఆర్డీవో సురేశ్ పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్‌రావు భట్‌పల్లి, బోడపల్లి గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా వల్లకొండలో ఎంపీడీవో సత్యనారాయణగౌడ్, నాగంపేటలో తహసీల్దార్ కిరణ్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎంపీవో గౌరీశంకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

లింగాపూర్: ఏల్లాపట్టార్, పిట్టగుడ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజాపాలన ప్రారంభించారు. తహసీల్దార్ ప్రసాద్‌వర్మ ఎంపీడీవో ప్రసాద్, వైస్ ఎంపీపీ ఆత్మారాం, సర్పంచ్ దస్రు ప్రేమ్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: జైనూర్ మండలాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆసిఫాబాద్ ఆర్డీవో, ప్రజాపాలన ప్రత్యేక అధికారి సురేష్ పాల్గొన్నారు.

దహెగాం: మండలంలోని లగ్గాం, చౌక, ఐనం, పెసరికుంట గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. తహసీల్దార్ కవిత, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్, జెడ్పీటీసీ తాళ్లపల్లి రామారావు, మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్, సర్పంచులు చంద్రగిరి లక్ష్మి, పద్మ, వెల్ములే జయేందర్, కోంద్ర అనూష పాల్గొన్నారు.

లింగాపూర్: మండలంలోని మొతిపట్టార్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పద్మానాను ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ ప్రసాద్‌వర్మ ఎంపీడీవో ప్రసాద్, ఉప సర్పంచ్ కార్యదర్శి వార్డు మెంబర్ పాల్గొన్నారు.

కౌటాల: బోదంపల్లి, కన్నెపల్లిలో తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, వీరవెల్లి, సాండ్గాం గ్రామాల్లో ప్రజల నుంచి ఎంపీడీవో నస్రుల్లాఖాన్ దరఖాస్తులు స్వీకరించారు. వీరవెల్లిలో ఎంపీపీ విశ్వనాథ్ ప్రజాపాలన ప్రారంభించారు. నాలుగు గ్రామాల్లో 183 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు.

బెజ్జూర్: గ్రామాల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అయితే దరఖాస్తు ఫారాలు అందించకపోవడంతో జిరాక్స్ సెంటర్లను ఆశ్రయించారు. ఈ విషయమై ప్రత్యేక అధికారి వెంకటేశంను వివరణ కోరగా తొలిరోజు కావడంతో కొన్ని ఇబ్బందులు తలెత్తాయన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: మున్సిపాలిటీలో 30 వార్డుల్లో తొలిరోజు 3,069 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ మేనేజర్ పెద్దింటి క్రాంతి తెలిపారు. 7, 8, 23 వార్డుల్లో జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ, ప్రజా పాలన ప్రత్యేక అధికారి సురేష్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: మండలంలోని మాలన్‌గొంది లో ప్రజల నుంచి దరఖాస్తులను ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖా స్తుల స్వీకరణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సర్పంచ్ సీత, తిరుపతి వారిని సన్మానించారు. ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్‌విండో చైర్మన్ అహ్మద్ ఉన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్ కృష్ణారావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

జిరాక్స్ సెంటర్ల వద్ద రద్దీ..

కౌటాల: పంచాయతీల్లో ప్రజలు భారీగా తరలిరావడంతో దరఖాస్తు పత్రాలు సరిపోలేదు. దీంతో జిరాక్స్ సెంటర్లకు పరుగులు తీశారు. దీంతో అక్కడ రద్దీ కనిపించింది.

చింతలమానెపల్లి: పంచాయతీల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజల కోసం కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా టేబుళ్లు నామమాత్రంగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. దరఖాస్తులు ఉచితంగా అందజేస్తామన్న అధికారులు కొద్ది మొత్తంలో ఇవ్వగా, మిగిలిన వారికి లేవని చెప్పడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.



చింతలమానెపల్లి: డబ్బా గ్రామంలో ..



బెజ్జూర్ పంచాయతీ వద్ద..



కాగజ్‌నగర్‌రూరల్: దరఖాస్తులు స్వీకరిస్తూ..



కౌటాల: గురుడుపేటలో..



దహెగాం: దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్



కెరమెరి: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీవో



పెంచికల్‌పేట్ మండలం కొండపల్లిలో..



జైనూర్‌లో అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తూ..



కెరమెరి: మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీవో



కాగజ్‌నగర్‌టౌన్: ప్రజల దరఖాస్తులు తీసుకుంటూ..



ఇందిరానగర్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్



ఆసిఫాబాద్‌అర్బన్: బ్రాహ్మణవాడ సెంటర్‌లో..



ఆసిఫాబాద్‌అర్బన్: వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో



ఆసిఫాబాద్‌అర్బన్: రైతువేదిక కేంద్రం వద్ద..

అర్చకులు సమయపాలన పాటించాలి

ఆసిఫాబాద్‌అర్బన్: డీడీఎన్ పథకంలో పని చేస్తున్న అర్చకులు బాధ్యతగా సమయ పాలన పాటించాలని దేవాదాయ, ధర్మాదాయశాఖ ఈవో వేణుగోపాల్‌గుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని కేశవనాథస్వామి ఆలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇప్పటివరకు డీడీఎన్ పథకంలో పని చేస్తున్న అర్చకులతోపాటు ఇటీవల అర్హత సాధించిన అర్చకులు క్రమం తప్పకుండా ఆలయాలకు హాజరు కావాలని ఆదేశించారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా విధులు నిర్వర్తించాలన్నారు. ఆలయాల అభివృద్ధికి గ్రామస్తులు, కమిటీ సభ్యులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రధాన అర్చకులు ఒజ్జల



మాట్లాడుతున్న ఈవో వేణుగోపాల్ గుప్తా

సరేష్‌శర్మ, డీడీఎన్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఒజ్జల శిరీష్‌శర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావ్, కోశాధికారి సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో ఈవోను శాలువాతో సత్కరించారు. సమావేశంలో అర్చకులు సాయిశర్మ, సతీశ్‌శర్మ, ముత్తయ్య, వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాడబలిజల సమస్యలు పరిష్కరించాలి



కౌటాలలో ర్యాలీ తీస్తున్న వాడబలిజ కులస్తులు

కౌటాల: రాష్ట్రప్రభుత్వం వాడబలిజ కులస్తుల సమస్యలు పరిష్కరించాలని వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతూరి వెంకటారావు అన్నారు. మండల కేంద్రంలోని జగదాంబ ఫంక్షన్ హాల్‌లో గురువారం వాడబలిజ సేవా సంఘం జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడబలిజలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. వారికి కుల ధ్రువీకరణపత్రం అందడం లేదన్నారు. రాష్ట్రంలోని 25 వేల మందికి ప్రభుత్వం కులధ్రువీకరణ పత్రం జారీచేయాలని కోరారు. సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వాడబలిజ కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. అనంతరం వాడబలిజ కులస్తులు మండల కేంద్రంలో ర్యాలీ అనంతరం తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు, బీజేపీ జిల్లా కార్యదర్శి రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రథమ పౌరులకు చివరి సభ

- ఫిబ్రవరి1తో ముగియనున్న సర్పంచుల పదవీకాలం
- దిగ్విజయంగా పూర్తయిన ఐదేళ్లు

కెరమెరి: ప్రతీ మూడునెలలకోసారి సమస్యల పరిష్కారం కోసం గ్రామ సర్పంచులు నిర్వహించే సర్వసభ్య సమావేశం ఇదే చివరిది. ఎన్నో ఒడిదుడికుల మధ్య కొనసాగినప్పటికి దిగ్విజయంగా పూర్తి చేశారు. మరో నెల నాలుగు రోజుల్లో వారి పదవీ కాలం పూర్తికానుంది. ఈ నేపథ్యంలో ఓవైపు ప్రజలకు బాగా చేశామన్న ఆనందం..మరోవైపు ఐదేళ్లు త్వరగా గడిచిపోయాయన్న దుఃఖం వారిలో ఇమిడి ఉంది. ఎన్నో సమస్యలు, సభాదృష్టికి వచ్చినప్పటికి కొన్నిపూర్తి కాగా, మరికొన్ని అలాగే మిగిలిపోయాయి. మండలంలోని ప్రథమ పౌరులు శుక్రవారం జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. 2019 ఫిబ్రవరి 2న ప్రమాణస్వీకారం చేసిన సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరి 2తో ముగియనుంది. దీంతో సమావేశం వారికి చివరిది కానుంది.



సావరఖేడాలోని పల్లె ప్రకృతివనం

ఐదేళ్లలో రూ.19.90 కోట్ల నిధులు

మండలంలోని మొత్తం 31 పంచాయతీలు ఉండగా..అందులో 16 ఏజెన్సీ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 30 వేల జనాభా ఉంది. కాగా 23,198 ఓటర్లు ఉన్నారు. 2019–23 సంవత్సరం వరకు ప్రభుత్వం నుంచి జనాభా ప్రాతిపదకన అన్ని పంచాయతీలకు ఎస్ఎఫ్‌సీ, 15వ ఫైనాన్స్ నిధులు మొత్తం రూ.20 కోట్ల వరకు మంజూరయ్యాయి. అందులో ఎస్ఎఫ్‌సీకి సంబంధించిన నిధులు రూ.9,24,105,83, 15వ ఆర్థిక సంఘానికి రూ.10,66,768,45 మొత్తం రూ.19,90,874,28 విడుదలయ్యాయి. అందులో ప్రధానంగా సీసీ చార్జీలు, విద్యుత్ చార్జీలు, ట్రాక్టర్ ఈఎంఐ, పారిశుధ్య కార్మికుల వేతనాలు, శానిటేషన్, ఆఫీస్ ఖర్చులకు సరిపోయాయి. అయితే ప్రధానంగా గతంలో ఉన్న పరిస్థితి ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి కొంత మెరుగైంది. వీరి హయాంలోనే సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతివనాలు, డంపింగ్‌యార్డులు, శ్మశానవాటికలు పూర్తయ్యాయి.

ప్రధాన సమస్యలు

మండలంలో 146 గ్రామాలు ఉన్నాయి. అనేకచోట్ల రోడ్డు రవాణా సౌకర్యాలు లేవు. పాటగూడ, లేండిగూడ, బోలాపటార్, లైన్‌పటార్, ఇవగూడ తదితర గ్రామాల్లో మంచినీటి పథకాలు పనిచేయడం లేదు. చేతిపంపులు మరమ్మతుకు నోచుకోవడం లేదు. పిట్టగూడ, చింతపల్లి, గొర్యాగూడ, కేస్లాగూడ, చిన్నుగూడ, చాల్‌బాడి, శంకర్‌లొద్ది, కొలాంగూడ, నాగల్గొంది తదితర గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. పీహెచ్‌సీని 20 పడకల ఆసుపత్రి చేయాలని, 108 అంబులెన్స్ ఇక్కడే ఉండాలని తీర్మానం చేసినా..నేటికి ఎలాంటి పురోగతి సాధించలేదు.

దుప్పిలను చంపిన కేసులో నిందితుల అరెస్టు

కాగజ్‌నగర్‌టౌన్: సిర్పూర్ (టి) ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని చింతకుంట అటవీ ప్రాంతంలో విద్యుత్ వైర్ల సహాయంతో చుక్కల దుప్పిలను హతమార్చిన 15 మంది నిందితులను గురువారం అరెస్ట్ చేసినట్లు కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో వేణుబాబు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఈనెల 23న చింతకుంట బీట్ పరిధిలోని అటవీకి దగ్గరలో ఉన్న పంట చేలలో చింతకుంటకు చెందిన 14 మంది, చుంచుపల్లికి చెందిన మరో నిందితుడు విద్యుత్ వైర్లను అమర్చారు. విద్యుత్ షాక్ తగిలి రెండు చుక్కల దుప్పిలు మృత్యువాత పడ్డాయి. ఎఫ్ఆర్‌ఓ పూర్ణచందర్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేసి 15 మంది నిందితులు పట్టుకున్నారు. వారి నుంచి రెండు చుక్కల దుప్పిచర్మాలు, అమర్చిన వైర్ బండిల్, వినియోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆసిఫాబాద్ కోర్టులో నిందితులను హాజరుపర్చగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎఫ్‌డీవో తెలిపారు.



అరెస్ట్ చేసిన నిందితులతో ఫారెస్ట్ అధికారులు



దహెగాంలో..



రెబ్బెన మండలంలోని జాతీయ రహదారిపై పొగమంచు

కమ్మేసిన పొగమంచు

రెబ్బెన/దహెగాం: రెబ్బెన మండలంలోని జాతీయ రహదారిపై, దహెగాం మండలకేంద్రంతోపాటు హత్తిని, కమ్మర్‌పల్లి, మర్రిమల్లి గ్రామాల్లో గురువారం ఉదయం దట్టంగా పొగమంచు కమ్మేసింది. ఉదయం 10 గంటలైనా పొగమంచు తగ్గలేదు. కొందరు వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. మరికొందరు లైట్లు వేసుకుని వెళ్లారు. మంచు కురుస్తుండగా పలువురు సెల్ఫీలు తీశారు.